ఖమ్మం రూరల్ తహసీల్దార్‌గా రాంప్రసాద్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 17: ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్‌గా పిల్లి రాంప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన పీవీ రామకృష్ణ తిరుమలాయపాలెం బదిలీ కాగా తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రాంప్రసాద్ రూరల్‌కు బదిలీ అయ్యారు.

విధుల్లో చేరిన తహసీల్దార్ రామకృష్ణ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17: తిరుమలాయపాలెం తహసీల్దార్‌గా పీవీ రామకృష్ణ శనివారం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేస్తున్న రాంప్రసాద్ ఖమ్మం రూరల్ మండలానికి బదలీ కాగా రూరల్ మండలంలో పనిచేస్తున్న పీవీ రామకృష్ణ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

కూసుమంచి తహసీల్దార్‌గా సురేశ్

కూసుమంచి, ఫిబ్రవరి 17: కూసుమంచి తహసీల్దార్‌గా సురేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సంపత్ కుమార్ కారేపల్లికి, అక్కడ పనిచేస్తున్న సురేశ్ కూసుమంచికి బదిలీ అయ్యారు.

ఎస్సై సురేష్‌కు వీడ్కోలు

ఎస్సైను సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం.సురేశ్ ఖమ్మం బదిలీ కావడంతో శనివారం పోలీస్ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పీ.వెంకటేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

చింతకాని ఎస్సై నాగుల్‌మీరాకు సన్మానం

చింతకాని, ఫిబ్రవరి 17 : చింతకాని ఎస్సై షేక్ నాగుల్‌మీరాను బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం బోకే, శాలువాతో సన్మానించారు.

డీసీసీబీ చైర్మన్‌ను అభినందించిన సొసైటీ చైర్మన్లు

మధిర, ఫిబ్రవరి 17: ఖమ్మం డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మంపాడు సొసైటీ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావుకు మధిర సొసైటీ అధ్యక్షుడు బిక్కి కృష్ణప్రసాద్, పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. శనివారం ఖమ్మం డీసీసీబీ కార్యాలయంలో ఆయనను కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వాసిరెడ్డి బెనర్జీ, బొల్లం వెంకటరమణ, కొల్లి నాగేశ్వరరావు, నాళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం పరిశీలన

చింతకాని, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని తమసీల్దార్ ఎన్ రమేశ్, సెక్టోరియల్ అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక వసతులు, కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గిర్ధావర్ పగడాల ఉష, కార్యదర్శి షేక్ సైదులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 17: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామునే స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పట్టువస్త్రాలు ధరింపచేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు.

'ఎస్‌బీఐటీ'లో ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ గుండాల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17 : ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యా న్ని మెరుగుపరిచేందుకు చైర్మన్ గుం డాల కృష్ణ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏ ర్పాటు చేశారు. శనివారం ఖమ్మం మున్సిపల్ కమినర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా పాల్గొని సెంటర్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించేందుకు తమలో ఉన్న నైపుణ్యాన్ని మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు రూపొందించాలంటే ఆత్మ విశ్వాసం, నమ్మకం తప్పనిసరన్నారు. కళాశాలలోని ఇన్నోవేషన్ సెంటర్ అందుకనుగుణంగా ఉపకరిస్తుందని తెలిపారు. ఎస్‌బీఐటీ నుంచి 12వందల మంది పాల్గొనడం గొప్పవిషయమన్నారు. చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ జీవితంతో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇటువంటి సెంటర్లను భవిష్యత్తులో మరెన్నో చేపడుతామన్నారు. పలు కంపెనీలతో ఒప్పందం కుదర్చుకొని శిక్షణా కార్యక్రమాలనూ చేపడుతామన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమిత్ బిందాజ్, ఎకడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, డాక్టర్ వీవీ శివప్రసాద్, జీ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ జే రవీంద్రబాబు, డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

PLOT FOR SALE

★Sunrise Infra హైదరాబాద్-విజయవాడ హైవే సూర్యాపేట DTCP & Rera అప్రూవ్డ్ ప్లాట్లు @ 6,500/- to 8,500/-. 80% బ్యాంక్ లోన్. Ph: 9912005950.
NT-138

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు (ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సత్తుపల్లి టౌన్: రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న సండ్ర , రఘునాథపాలెం: ఖమ్మం 2వ డివిజన్‌లో , ఖమ్మం: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం, ఖమ్మం: బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో..

ఖమ్మం: మొక్క నాటుతున్న మేయర్ నీరజ, బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున పటాకులు కాల్చారు. బీఆర్ఎస్ నాయకులు పలు చోట్ల మొక్కలు నాటారు. సత్తుపల్లి పట్టణంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ పదేళ్లపాటు సుదీర్ఘంగా అనేక జనరంజక పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు.నిండు నూరేళ్లు కేసీఆర్ ఆరోగ్యంగా తెలంగాణ ప్రజాక్షేత్రంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

- నమస్తే నెట్‌వర్క్

ఖమ్మం: కువైట్‌లో మొక్కలు నాటుతున్న ఖమ్మంజిల్లా వాసి, బీఆర్ఎస్ కువైట్ ఎన్నారై విభాగం అధ్యక్షురాలు అభిలాష గొడిషాల

ఖమ్మం రూరల్: కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న బెల్లం వేణు, తిరుమలాయపాలెంలో.., కూసుమంచి: కేక్ తినిపిస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, కూసుమంచిలో... తిరుమలాయపాలెంలో..



పెనుబల్లి: థాయ్‌లాండ్‌లో వేడుక నిర్వహిస్తున్న నాయకులు, కల్లూరు: వేడుకల్లో నాయకులు, వైరా టౌన్: పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్, పెనుబల్లి: వీఎం బంజరలో జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు

బోనకల్లు:పిల్లలకు కేక్ తినిపిస్తున్న జడ్పీ చైర్మన్, మధిర మహిళకు కేక్ తినిపిస్తున్న లింగాల, ముదిగొండ: కేక్ కట్ చేస్తున్న నాయకులు, ఎర్రుపాలెం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

విత్తన గోదామును పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17 : ట్రైనీ కలెక్టర్ మయాంక్ సింగ్ శనివారం మండల కేంద్రంలోని విత్తన గౌదాము, ప్రాసెసింగ్ యూనిట్‌ను పర్యవేక్షించారు. విత్తనాల ప్రాసెసింగ్ విధానాన్ని గోదాము మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఇంటూరి భాస్కర్ రావు, గోదాం సిబ్బంది పాల్గొన్నారు.

మాటూరు హైస్కూల్‌కు గేటు వితరణ

మధిరరూరల్, ఫిబ్రవరి 17: మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలకు 2004-05లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు రూ.80 వేలు విలువైన స్కూల్ గేటును శనివారం అందజేశారు.

పాత మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

మామిళ్లగూడెం: విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఫిబ్రవరి 17: ఖమ్మం నగరంలోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని కలెక్టర్ గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి శనివారం పరిశీలించారు. పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయం ఇటీవల కూలిపోగా, అట్టి ప్రదేశంలో నిర్మించనున్న నూతన భవన నమూనాను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. పాఠకులకు అన్ని వసతులతో భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసీ ఎం. రాజేశ్వరి, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, విద్యాశాఖ ఈఈ నాగశేషు, మున్సిపల్ డీఈ మాధవి, టీపీవో సాయి, అధికారులు ఉన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 17 : ఖమ్మం దుర్గాభాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో ప్రతిభ చూపిన విద్యార్థులను కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం అభినందించారు. శుక్రవారం విడుదల చేసిన ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫలితాల్లో స్థానిక మహిళా ప్రాంగణం నుంచి రాష్ట్రస్థాయిలో 2వ, 4వ ర్యాంకులను విద్యార్థులు బైరం రచన, సాలవాది మనీల సాధించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ వారితోపాటు జిల్లా ప్రాంగణం అధికారి వేల్పుల విజేతను అభినందించారు.

'విజయ'లో క్యాంపస్ డ్రైవ్

కొణిజర్ల, ఫిబ్రవరి 17: మండలంలోని తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఆన్‌లైన్ క్యాంపస్ డ్రైవ్‌ను మ్యాగ్నెక్ సాఫ్ట్‌వేర్ (హైదరాబాద్) సంస్థ నిర్వహించింది. 250 మంది విద్యార్థులకుగాను 50 మందికి పైగా ఎంపికయ్యారు. వీరిని కళాశాల వైస్ చైర్‌పర్సన్ పి.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌బాబు అభినందించారు.

ముగిసిన వర్క్‌షాప్

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 17: పట్టణంలోని కొత్తూరు మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల(మిస్ట్)లో మూడు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ శనివారం ముగిసినట్లు ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ విభాగం అధిపతి ఎల్ ఎస్.సాయి, డీన్ జాకీర్ హుస్సేన్, కన్వీనర్ రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

ఆలయానికి విరాళం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 17: స్థానిక అయ్యగారిపేట గుడిపాడు రోడ్‌లోని దుర్గాపార్వతి సహిత కాశీ విశ్వేశ్వరస్వామి, పెద్దమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు స్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం జరిగింది. డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి రూ.5లక్షల విరాళం అందించారు.

కళ్ల జోళ్లు అందజేత

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 17: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబీకులు 34 మందికి శనివారం కళ్ల జోళ్లను అసోసియేట్ క్రిస్టియన్ ట్రస్ట్ శనివారం అందించింది. ట్రస్ట్ బాధ్యులు డేవిడ్ రాజ్, సిహెచ్.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సత్తుపల్లి, ఫిబ్రవరి 17: సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ డిస్పెన్సరీలో శనివారం వైద్య శిబిరాన్ని ప్రధాన ఆసుపత్రి వైద్యులు అక్షయ్‌కుమార్, శ్రీకాంత్ నిర్వహించారు. సింగరేణీయులు, వారి కుటుంబీకులకు వైద్య సేవలందించారు.

స్టీల్ గ్లాసులు పంపిణీ

కల్లూరు, ఫిబ్రవరి 17: మండలంలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాగి జావ తాగేందుకు స్టీల్ గ్లాసులను గ్రామ పెద్ద కొడిశన కృష్ణయ్య శనివారం పంపిణీ చేశారు. హెచ్ఎం ఎల్లా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

కొణిజర్ల, ఫిబ్రవరి 17: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థినులకు సాయంత్రం అల్పాహారం, క్రీడాపోటీల విజేతలకు బహుమతుల కోసం మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు శనివారం రూ.30వేలు అందించారు. ఆయనను హెచ్ఎం శాంతకుమారి, ఎస్ ఎంసీ చైర్మన్ దొండ వెంకన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది సన్మానించారు.

కరుణగిరి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 17: కరుణగిరి మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం కరుణగిరి క్యాథడ్రల్ చర్చిలో బిషప్ ఉడుముల బాలప్రకాశ్, మాధ్యు వరప్రసాద్‌రాజు ఆవిష్కరించారు. ఈ నెల 28,29, మార్చి 1,2 తేదీల్లో కరుణగిరి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

యువతిపై దుండగుల దాడి

కల్లూరు, ఫిబ్రవరి 17: మండలంలోని ముగ్గువెంకటాపురంలోగల చర్చిలో శుక్రవారం రాత్రి నిద్రించిన ముగ్గు వెంకటాపురం గ్రామ యువతి చింతకాయల ఉషపై దుండగులు దాడి చేశారు. ఆమె నోట్లో గుడ్డలు కుక్కి, పొట్ట.. చేతులపై బ్లేడుతో గాయాలు చేశారు. ఆమె తన నోట్లోని గుడ్డలను తొలగించి కేకలు వేయడంతో దుండగులు పారిపోయారు. దుండగులు ఎత్తుగా, పొడవైన జుట్టుతో, నలుపు రంగులో ఉన్నారని ఆమె తెలిపింది.

బైక్ చోరీ

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 17: సత్తుపల్లి రామాచారి హాస్పిటల్ రోడ్‌లో నివాసముంటున్న పిల్లి శరత్‌బాబు, తన యూనికాన్ బైక్‌ను ఇంటి వద్ద శుక్రవారం రాత్రి పార్క్ చేశారు. ఉదయం చూసేసరికి అది కనిపించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చదువుతో ఏదైనా సాధించవచ్చు

విన్‌ఫీల్డ్ వార్షికోత్సవంలో డీఈవో సోమశేఖరశర్మ

జ్యోతిప్రజ్వలన చేస్తున్న డీఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17 : చదువు ఏదైనా సాధించవచ్చుననే ధీమాను కలిగిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరానికి చెందిన విన్‌ఫీల్డ్ హైస్కూల్ 9వ వార్షికోత్సవ వేడుకలు ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. డీఈవో మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్పొరేటర్ చావా మాధురి మాట్లాడుతూ విద్య, వినయం ఉన్నవారు జీవితంలో ఉన్నస్థాయికి చేరుతారన్నారు. మిక్కిలినేని నరేంద్ర మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లరావు, మన్నె కిశోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్ అతిథులను సత్కరించారు.

ఘనంగా న్యూఈరా స్కూల్ వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17 : ఖమ్మం నగరానికి చెందిన న్యూఈరా స్కూల్ వార్షికోత్సవ సంబురాలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఈవో సోమశేఖరశర్మ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకోబోతున్నాయని, వాటికి అనుగుణంగా సిద్ధమై అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆట, పాటల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చైర్మన్ ఐవీ రమణరావు, డైరెక్టర్ డాక్టర్ వి.భూమేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమణశిక్షణతోపాటు విలువలతో కూడిన విద్య అవసరమన్నారు. విద్యార్థులకు ఎన్ సీసీలోనూ శిక్షణ అందించి భావిభారత పౌరులుగా నిలవాలనే దృక్పథంతో న్యూఈరా సంస్థలు ముందుకెళ్తున్నాయన్నారు.

ఇందిరా డెయిరీ పురోగతిపై సమావేశం

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 17 : మధిరలో ఉన్న ఇందిరా పాడి పరిశ్రమల సహకార సంఘం లిమిటెడ్ సమీక్షా సమావేశం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించినట్లు డీఆర్‌డీవో ఆర్.సన్యాసయ్య తెలిపారు. ఈ నెల 24వ తేదీన ఐదు మండలాల సెర్ప్ సిబ్బంది సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ జేడీ వేణుమనోహర్, ఎల్‌డీఎం శ్రీనివాసరెడ్డి, పరిశ్రమల జీఎం అజయ్‌కుమార్, నాబార్డ్ డీడీఎం సుజిత్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్‌బాబు, అగ్రికల్చర్ అధికారి విజయనిర్మల, విజయ డెయిరీ మేనేజర్, అదనపు డీఆర్డీవో నీలేష్ తెలిపారు.

ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ఖమ్మం, ఫిబ్రవరి 17 : మేడారం జాతర సందర్భంగా విధి నిర్వహణలో ఉండే దాదాపు 15వేల మంది ఆర్టీసీ కార్మికులు, అధికారుల కోసం మేడారం ఆర్టీసీ బేస్డ్ క్యాంప్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అరసీ ప్రాంతీయ వైద్యాధికారి డాక్టర్ ఏపీ గిరిసింహారావు తెలిపారు. మేడారంతోపాటు, తాడ్వాయిలో కూడా శిబిరం ఉంటుందని, ఉన్నతాధికారుల ఆదేశాలతో రెండు అంబులెన్స్‌లు, వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, అత్యవసర మందులతోపాటు, ఈసీజీ, వెంటిలేటర్ అంబులెన్స్ కూడా ఉంటాయని తెలిపారు.

సుందరంగా 'జాఫర్ బావి'

ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్సీ, మేయర్

జాఫర్ బావిని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ తదితరులు

ఖమ్మం, ఫిబ్రవరి 17 : ఖమ్మం నగరంలోని ఖిల్లాలో ఉన్న పురాతన జాఫర్ బావి సుందరంగా తయారైంది. నగరపాలక ఆధ్వర్యంలో రూ.61.80 లక్షల వ్యయంతో జాఫర్ బావిని పునరుద్ధరించి సుందరంగా తయారుచేశారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ వీపీ గౌతమ్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి బావిని ప్రారంభించారు. మెట్ల మార్గంలో లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రేరణి నృత్యం, ఖవ్వాలి ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సంపత్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, కర్నాటి కృష్ణ, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, ముక్కాల కమల, సరిపూడి రమాదేవి, ఆళ్ల నిరీష, గోళ్ల చంద్రకళ వెంకట్, దొడ్డా నగేశ్, మడూరి ప్రసాద్, మిక్కిలినేని మంజుల, జ్యోతిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

బోనకల్లు, ఫిబ్రవరి 17: సేవాలాల్ జయంతిని శనివారం మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మాజీ బాణోత్ కొండ, భూక్యా సైదానాయక్, భూక్యా పిచ్చేశ్వరనాయక్, గుగులోతు పంతు, నాగేశ్వరరావు, ఆర్ఐ లక్ష్మణ్, గుగులోతు రూప్లా నాయక్, గుగులోత్ రమేశ్ పాల్గొన్నారు.

చింతకాని మండలంలో..

చింతకాని, ఫిబ్రవరి 17 : మండలంలోని వందనం గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎన్ రమేష్ సేవాలాల్ గొప్పతనాన్ని బంజారాలకు వివరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎన్ రాజ్యలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి మండలంలో..

కూసుమంచి, ఫిబ్రవరి 17: గిరిజనుల ఆరాధ్య దైవం సంతూ సేవాలాల్ జయంతిని సోమవారం కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయిలో అధికారికంగా నిర్వహిస్తున్నందున మంత్రి పొంగులేటి హాజరవుతారని డీటీ శ్రీనివాస్ తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం డీటీ మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ గిరిజన నాయకులు పాల్గొనాలని కోరారు.